కార్యక్రమంలో మాట్లాడుతున్న అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి

50వేల క్లబ్‌లతో 214 దేశాల్లో సేవలు

- లయన్స్ క్లబ్ మల్టీపుల్ గడైరెక్టర్ మోటివేటర్ గోలి అమరేందర్ రెడ్డి

నేరేడుచర్ల, జూలై 7 : 50వేల లయన్స్ క్లబ్‌లతో 214 దేశాల్లో సేవా కార్యక్రమాలు అందిస్తున్నట్లు మల్టీపుల్ డైరెక్టర్ మోటివేటర్ లయన్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆదివారం క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కేవీ ప్రసాద్‌తో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ లయన్స్ క్లబ్ అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవను అలవర్చుకోవాలని, అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. మండలంలో 2001లో ప్రారంభమైన లయన్స్ క్లబ్, అప్పటి నుంచి అనేక సేవలందిస్తూ ప్రజలకు దగ్గరవుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్‌లతో పాటు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, బట్టు మధు, రామకృష్ణ, కట్టా మాధవి, రాచకొండ విజయలక్ష్మి, ఉప్పుల లక్ష్మారెడ్డి, బుద్దారెడ్డి, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్‌రావు, రాచకొండ రామ్మోహన్‌రావు, ఉప్పల లక్ష్మారెడ్డి, భువనగిరి అంజయ్య, పోలిశెట్టి శ్రీధర్ తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గరిడేపల్లి : పాసుగోడు జడ్పీహెచ్‌ఎస్‌లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి, జూలై 7 : మండలంలోని పాసుగోడు గ్రామ జడ్పీహెచ్ ఎస్‌లో 1988 -89వ సంవత్సరంలో పదో తరగతి చుదువుకున్న విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. 35 ఏండ్ల తరువాత కలుసుకోవడంతో నాటి అనుభవాలను నెమరువేసుకున్నారు. అనంతరం గురువులను పూలమాలలు, శాలువాలతో సన్మానించి, ఆట పాటలతో అలరించారు.

కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుందరి కిరణ్‌కుమార్, చామకూరి వీరయ్య, జోగు వెంకట్‌రెడ్డి, తిరుపతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, బిల్లా వెంకటేశ్వర్లు, నర్సింహాచార్యులు, జ్యోతి, మంజులత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నృసింహుడి కల్యాణం

గరుడవాహనంపై ఊరేగుతున్న నృసింహుడు

మఠంపల్లి, జూలై 7 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నృసింహుడి నిత్యకల్యాణాన్ని శనివారం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గరుడ వాహనంపై ఊరేగించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు అండగా ఉంటాం : నయీమ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌కే నయీమ్

కోదాడ, జూలై 7 : చిరు వ్యాపారులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ అన్నారు. బీజేపీ నాయకుడు బొలిశెట్టి కృష్ణయ్య అధ్యక్షతన మండల బడ్డీ కోట్టు సంఘం సభ్యుల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా షేక్ నయీమ్, గౌరవ సలహాదారుడిగా కృష్ణయ్య, అధ్యక్షులు కాశీన, పాండు రంగారావు, ప్రధాన కార్యదర్శి భూసాని మల్లారెడ్డి, కోశాధికారి ఎండీ మహ్మద్, ఉపాధ్యక్షులు షేక్ దస్తగిరి, సహాయ కార్యదర్శిగా వేణుగోపాలరావు ఎన్నికయ్యారు.

అవగాహన కల్పిస్తున్న అబ్దుల్ రబీ అదీప్

నీట్ కౌన్సెలింగ్‌పై అవగాహన

రామగిరి, జూలై 7: నల్లగొండలోని మిర్యాలగూడ రోడ్డులోని ఎస్‌బీఆర్ గార్డెన్స్‌లో 'నీట్-2024' కౌన్సెలింగ్‌పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నీట్ శిక్షణ నిపుణులు అబ్దుల్ రబీ అదీప్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కౌన్సెలింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఏఏ ఖాన్, డాక్టర్ జాకీర్‌హుస్సేన్, జూవైన్ హమ్మీ, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ప్రముఖ హోటల్‌లో చిట్యాల మరియు చౌటుప్పల్ నందు పని చేయుటకు వెలకమ్ గర్ల్స్, సర్వీస్ గర్ల్స్ మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. సంప్ర: 7675910480.
NT-325870

LOST OF DOCUMENT
Anugu Jaipal Reddy S/o.Pulla Reddy, R/o.Tupranpet నా యొక్క ప్లాటు డాక్యుమెంట్ నెం.2504/1999 ప్లాటు నెం.1788 Sy.No.95/E/1, 95/E మరియు 94/0 గ్రా॥ తూప్రాన్‌పేట, మం॥ చౌటుప్పల్, జి॥యాదాద్రి భువనగిరి, జిల్లాకు సంబంధించిన లింక్ డాక్యుమెంట్ పోయినది దొరికినవారు సంప్ర॥ సెల్ నెం.9849343913.
NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

అల్లుకున్న నిర్లక్ష్యం

అర్వపల్లిలో ఎన్‌హెచ్ 365 జాతీయ రహదారి వెంట విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగ

అర్వపల్లి, జూలై 7: మండల కేంద్రంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలకు తిప్పతీగ అల్లుకుపోయింది. తానంచర్ల- నకిరేకల్ హైవే 365పై, జాజిరెడ్డిగూడెం వెళ్లే దారి వెంట విద్యుత్ స్తంభాలు, వైర్లకు తీగలు అల్లుకుపోయాయి. స్తంభాల చుట్టూ పొదలు, కంపచెట్ల విపరీతంగా పెరిగాయి. వర్షాలు కురిసినప్పుడు కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే సమస్యను గుర్తించడానికి గంగల తరబడి సమయం ఏర్పడడంతో పాటు, షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం కూడా పొంచి ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి స్తంభాలు, వైర్లకు అల్లుకున్న తీగలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

జాజిరెడ్డిగూడేనికి వెళ్లే దారి వెంట..

ఆగస్టు 11న సూర్యాపేటలో బోనాలు

బొడ్రాయిబజార్, జూలై 7 : జిల్లా కేంద్రంలోని ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగను ఆగస్టు 11న నిర్వహించే విధంగా నిర్ణయించినట్లు ఆలయ కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. పట్టణ ప్రజలు అమ్మవారికి బోనాలు, పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేళ్లచెర్వు, జూలై 7 : మేళ్లచెర్వు, కందిబండ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

నూతనకల్, జూలై 7 : మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యాక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలను లిఖిత పూర్వకంగా అందించాలని కోరారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభవుతుందని తెలిపారు.

శీత్లాభవాని పండుగను ఘనంగా జరుపుకోవాలి - సందీప్ నాయక్

గరిడేపల్లి, జూలై 7 : గిరిజనుల ఆరాధ్య దైవం శీత్లాభవాని పండుగను ఈ నెల 9న ఘనంగా జరుపుకోవాలని సేవాలాల్ సేన మండలాధ్యక్షుడు గుగులోతు సందీప్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల సంస్కృతిలో భాగమన్నారు. దానిలో భాగంగానే ఈ శీత్లభవాని పండుగను జరుపుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ పండుగను ఆషాఢ మాసం, శుక్లపక్షం, మొదటి మంగళవారం రోజున జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో సేనా నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మోతె, జూలై 7 : మండల పరిధిలోని హుస్సేనాబాద్, కూడలి గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కీసర సంతోశ్‌రెడ్డి బాధితులకు అందజేశారు. గ్రామానికి చెందిన మొగిలిచర్ల నాగయ్యకు రూ.60 వేలు, దండుగల భద్రమ్మకు రూ.20 వేలు, కూడలి గ్రామానికి చెందిన ఉసిరకపెల్లి ఉపేందర్‌కు రూ.10 వేల చెక్కులు అందించారు.

అపార్ట్‌మెంట్‌లో చోరీకి యత్నం

నల్లగొండ సిటీ, జూలై 6 : నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల ఓ అపార్టుమెంట్‌లో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌బాగ్‌కాలనీలోని రోడ్డు నంబర్ 1 లో ఉన్న తిరుమల అపార్ట్‌మెంట్‌లో ప్లాట్‌లో దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లో చోరీకి యత్నించారు. ప్లాట్ ఓనర్ కోటేశ్ తన అత్త ఆరోగ్యం బాగా లేక పోవడంతో తాళం వేసి మిర్యాలగూడలో ఉంటున్నారు. ఇంట్లో ఏమి పోలేదని కోటేశ్ తెలుపడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఆయన ఫిర్యాదు మేరకు టూ టౌన్ ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వీఆర్ఓల సమస్యలను పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ, జూలై 7: వీఆర్ఓల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆదివారం వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వీఆర్ఓల సంఘం డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పరిష్కరించేందుకు కృషి చేస్తున్న వీఆర్ఓల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వీఆర్ఓల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దాసరి పీరయ్య, దార వెంకటయ్య, రవి, శ్రీను పాల్గొన్నారు.

వానలు కురువాలని వరదపాశం

వరదపాశాన్ని స్వీకరిస్తున్న బాలలు

ఆత్మకూర్.ఎస్, జూలై 7 : వానలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని మండల పరిధిలోని నశింపేట గ్రామంలో వరుణుడికి ఆదివారం వరదపాశం చేశారు. గ్రామస్తులు బొడ్రాయి, ముత్యాలమ్మ, గంగదేవమ్మ, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చెరువు వద్ద గల కట్ట మైసమ్మను పూజించి నీళ్లకు పూజలు చేశారు. ప్రతి ఇంటి నుంచి తెచ్చిన బియ్యం, బెల్లం, పాలు, కొబ్బరితో పాయసం వండి వరుణుడికి నైవేద్యం పెట్టారు. అనంతరం పాయసాన్ని రాతి బండపై పోసి మగ పిల్లలతో చేయి తగులకుండా నాలుకతో స్వీకరింపజేశారు. మహిళలు చప్పట్లతో వరుణ దేవుడిని వేడుకొని, సామూహిక భోజనాలు చేశారు.

తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

- అంజిరెడ్డి, రమేశ్

ఉద్యమకారుల డిమాండ్ల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న తెలంగాణ మలిదశ ఉద్యమకారులు

బొడ్రాయిబజార్, జూలై 7 : తెలంగాణ మలిదశ ఉద్యమకారులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని మలిదశ ఉద్యమకారుల ఐక్య వేదిక వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డి, కందుల రమేశ్‌కుమార్ అన్నారు. ఉద్యమకారుల డిమాండ్‌లపై రూపొందించిన వాల్ పోస్టర్‌లను ఆదివారం వారు స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఉద్యమకారులకు 250గజాల స్థలం ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ఇంటి నిర్మాణ బాధ్యతను కూడా ప్రభుత్వమే భరించాలని, స్వాతంత్ర్య సమరయోధుల మాదిరిగానే మలిదశ ఉద్యమకారులకు కూడా పింఛన్ అందించాలన్నారు. వారి కుటుంబాలకు ఉచిత వైద్యం, పిల్లలకు ఉచిత విద్య, బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్, బీజేపీ నాయకులు చల్లమల్ల నర్సింహ, తన్నీరు వాసుదేవ్, బీఎస్పీ నాయకుడు మీర్ అక్బర్, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు పిడమర్తి లింగయ్య, కారింగుల వెంకన్న, యూసుఫ్, నవిలె ఉపేందర్, గంగయ్య, శ్రీనివాస్, మిర్యాల వెంకటేశ్వర్లు, కుసుమ సిద్ధారెడ్డి, సారగండ్ల వెంకటమ్మ, మీర్ సికిందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌లో అధిక ఫీజులను నియంత్రించాలి : పీడీఎస్ఎఫ్ఐ

కరపత్రం ఆవిష్కరిస్తున్న పీడీఎస్ఎఫ్ నాయకులు

బొడ్రాయిబజార్, జూలై 7 : కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని పీడీఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన దీనికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ అండతో మాఫియాగా మారిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని, పేదలు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, రాజేందర్, నవీన్, నాగరాజు, అజయ్, నితీశ్ ఉన్నారు.

రైతు భరోసా వెంటనే ఇవ్వాలి : వీరు యాదవ్

నూతనకల్, జూలై 7 : రైతు భరోసా వెంటనే అందించాలని బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉప్పుల వీరుయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతుబంధు డబ్బులు మే, జూన్ నెలలోనే ఖాతాలో జమ అయ్యేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకానికి సంబంధించి ఇప్పటి వరకు విధి విధానాలు ప్రకటించకపోవడం దురదృష్టకరమన్నారు. సమావేశంలో నాయకులు చిరంజీవి, పరమేశ్, వెంకట్, విజయ్, సురేశ్, శంకర్ తదితరులు ఉన్నారు.

మనస్తాపంతో ఇద్దరు యువకులు ఆత్మహత్య

శ్రీనివాస్ గౌడ్ (ఫైల్)

చివ్వెంల, జూలై 7 : మండల పరిధిలో ఆదివారం వేర్వేరు కారణాలతో మనస్తాపానికి గురై ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చివ్వెంల మండలం గుంజలూరుకు చెందిన శ్రీనివాస్‌గౌడ్(40) స్థానికంగా కిరాణ దుకాణం నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా అతడు గ్యాస్ట్రిక్ సమస్యతో బాధ పడుతున్నాడు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తో సహా పలు దవాఖానల్లో వైద్యం చేయించినా నయం కాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీనివాస్‌గౌడ్ శనివారం గ్యాస్ట్రిక్ నొప్పి భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో కేబుల్ వైర్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాసేపటికి భార్య గమనించి సూర్యాపేటలోని ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రత్నం తెలిపారు.

కుడకుడలో పురుగు మందు తాగి యువకుడు..

సూర్యాపేట పట్టణ పరిధిలోని కుడకుడకు చెందిన మహేశ్(28)కు చివ్వెంల మండలం గాయంవారిగూడెం గ్రామానికి చెందిన నాగలక్ష్మితో ఆరేండ్ల క్రితం వివాహం జరిగింది. ఇరువురి మధ్య మనస్పర్థల కారణంగా ఆరు నెలల క్రితం విడిపోయి వేర్వేరుగా జీవనం సాగిస్తున్నారు. అప్పటి నుంచి మహేశ్ మద్యానికి బానిసయ్యాడు. మద్యం సేవించొద్దని తల్లి మందలించడంతో శనివారం మనస్తాపానికి గురై పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న మహేశ్‌ను తల్లి గమనించి జిల్లా కేంద్రంలోని జనరల్ దవాఖానకు తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కనకరత్నం తెలిపారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

కోదాడ రూరల్, జూలై 7 : పట్టణ పరిధిలోని తమ్మర మాజీ సర్పంచ్ సామినేని వెంకటేశ్వర్‌రావు(84) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వర్ రావు తమ్మర పంచాయతీకి 20 సంవత్సరాలు సర్పంచ్‌గా, మూడుసార్లు సీతారామచంద్ర స్వామి ఆలయ అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలున్నారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, గ్రామస్తులు నివాళులర్పించారు.

పండుగలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, జూలై 7 : పండుగల ప్రశాంత వాతావరణంలో, సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సవార్ లచ్చమ్మ పండుగకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దొంగరి గోవర్ధన్, రాంబాబు, పెండెం రామ్మూర్తి, ఓరుగంటి సత్యనారాయణ, చింతకుంట్ల వెంకన్న, బొంకూరి సుమన్, రమేశ్, నాగయ్య, రంజిత్, బొంకూరి జలేందర్, అక్కినపల్లి రాములు, శోభన్, వెంకన్న, కత్తుల నరేశ్ పాల్గొన్నారు.

స్నేహితుడికి రూ.లక్ష ఆర్థికసాయం

అర్వపల్లి : స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న పదో తరోగతి మిత్రులు

నాగారం, జూలై 7 : మండలంలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఆర్ ఎంపీ డాక్టర్ జెట్టి వెంకన్న కుటుంబం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడింది. హైదరాబాద్‌లో చికిత్స పొందుతుండగా అతడి పదో తరగతి మిత్రులంతా కలసి వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి రూ.1.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. ఆకుల ప్రవీణ్, వినోద్‌కుమార్, తోట మహేశ్, పోతులూరు చారి, ఈదుల రమేశ్, సోనియా, స్వరూప, ప్రవీణ్, బాలకృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

రామన్నగూడెంలో స్నేహితుడి కుటుంబానికి..

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గొడిశాల కిరణ్ ఇటీవల మృతి చెందాడు. అతడితో విజ్ఞాన్ హైస్కూల్‌లో పదో తరగతిలో కలిసి చదివిన స్నేహితులు రూ.52వేల ఆర్థికసాయాన్ని ఆదివారం కిరణ్ కుటుంబానికి అందించారు.

మాదిగ దండోరా రజతోత్సవాలకు తరలిన నాయకులు

కోదాడ టౌన్ : రజతోత్సవాలకు వెళ్తున్న నాయకులు

కోదాడటౌన్, జూలై 7 : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే ఎమ్మార్పీస్ మాదిగ దండోరా రజతోత్సవాలకు నియోజకవర్గం నుంచి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. వారిలో కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల అబ్రహం, పట్టణాధ్యక్షుడు ఏర్పుల చిన్ని మాదిగ, మండలాధ్యక్షుడు బొలెపొంగు స్వామి, కందుకూరి నాగేశ్వర్‌రావు, కొత్తపల్లి శ్రీను మాదిగ, పిడమర్తి, బాబురావు, నూకపొంగు రాంబాబు, సోమ నరసయ్య, గురవయ్య, వీరబాబు పాల్గొన్నారు.

సూర్యాపేటలో..

బొడ్రాయిబజార్, జూలై 7 : సూర్యాపేట నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి ఎమ్మార్పీఎస్ తెలంగాణ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వారిలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ జిల్లా ఇన్‌చార్జి పడిదల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య, పెన్‌పహాడ్ మండలాధ్యక్షుడు వగ్గు వినోద్, సూర్యాపేట మండలాధ్యక్షుడు చింతం సైదులు, ఉపేందర్, వెంకన్న, శ్రవణ్, రమేశ్ తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణకు పోరాడాలి : వినయ్‌బాబు

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

బొడ్రాయిబజార్, జూలై 7 : ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్నమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్‌బాబు అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముల్కలపల్లి రవి మాదిగ అధ్యక్షతన వేడుకలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ముల్కలపల్లి రవి, ఎర్ర వీరస్వామి, బొజ్జ సైదులు, మారేపల్లి సావిత్రి ప్రభాకర్, బోడ శ్రీరాములు, దాసరి వెంకన్న, ములుగూరి రాజు, చింత సతీశ్, మామిడి వెంకటేశ్, సైదులు, మేడి కృష్ణ, నవీన్, వెంకటాద్రి, చిన్న పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణే అంతిమ లక్ష్యం : రాజు

కోదాడ రూరల్ : ఎస్సీ వర్గీకరణే అంతిమ లక్ష్యంగా మాదిగ సోదరులు పోరాటం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి, కోదాడ నియోజవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజుమాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పుట్టినరోజును పురస్కరించుకుని బంస్టాండ్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాలను ఆదివారం ఆయన ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపూరి సత్యరాజు, కుక్కల కృష్ణ, బచ్చలకూరి వెంకన్న పాల్గొన్నారు.

మోతెలో..

మోతె : మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మారపంగు రామంజయ్య మాదిగ, జిల్లపల్లి లెనిన్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జిల్లపల్లి శివకృష్ణ, ఎంజేఎఫ్ మండలాధ్యక్షుడు పల్లెల లక్ష్మణ్, పీఎస్ రాము, జి. వెంకయ్య, డి.నాని, బాబు, వెంకన్న, వీరాబాబు, గోవర్ధన్, స్కైలాబ్, తిరుమలేశ్ పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి రూ.5లక్షలు విరాళం

రజనికుమారిని సన్మానిస్తున్న తిమ్మాపురం గ్రామస్తులు

అర్వపల్లి, జూలై 7 : మండల పరిధిలోని తిమ్మాపురం పాఠశాలకు గ్రంథాలయం కావాలని అడిగిన వెంటనే తెలంగాణ రాష్ట్ర డీజీపీఎస్‌సీ రాష్ట్ర డైరెక్టర్ పాల్వాయి రజనికుమారి రూ.5లక్షలు విరాళం ప్రకటించారు. దీంతో గ్రామస్తులు ఆమెను సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట మాజీ జడ్పీట